


వివరాలు మెయిన్‌లో

ఎల్ఐసి సొమ్మును అదానీకి ధారాదత్తం చేసిన బిజెపి ప్రభుత్వం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 29 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# ఒకవైపు వరుణుడిదెబ్బ... మరోవైపు తెగుళ్ల దెబ్బ..!

కష్టంగా మారిన ఖరీఫ్ సాగు

ధాన్యం విక్రయంలో రైతులకు తప్పని తిప్పలు

రైతులను ముంచుతున్న వర్షపు ముసుర్లు





**ప్రజాపక్షం/హాలియా:** మోంతా తుఫాను రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఎన్నో వ్యయ ప్రాయసల కోర్చి పండించిన పంటను రైతుల చేతుల్లోకి తీసుకుందాం అనుకుంటున్నా సమయంలో ఈమోంథా తుఫాను పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించేలా ఉండటం రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది. లక్షల రూపాయలు అందిన కాడల్లా అప్పులు తెచ్చి ఎన్నో ఆశలతో ఖరీఫ్ సాగు చేసిన రైతులకు అడుగడుగున అవరోధాలే ఎదురవుతున్నాయి. ఒకవైపు భారీ తుఫాన్లు... మరోవైపు తెగుళ్ల దెబ్బలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ అకాల తుఫాన్ వల్ల కొన్ని లక్షల ఎకరాల వరి సాగు దెబ్బ తినే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే పంట చేతికి వచ్చి కోత చూద్దాం అనుకున్న రైతులకు ఈ వర్షాలు అడ్డుపడు తున్నాయి. దీంతో పంట బాగా ఎదిగి గింజ బరువు చేయడంతో వరి పైరు అడ్డం పడింది. అనంతరం వర్షాలు కురుస్తుండడంతో నేలకు ఒరిగిన పంట గింజలు బురద మయమై ఎందుకు పనికిరాకుండా అవుతున్నాయి. పంట ఇలా ఉండడంతో దానిని కోసిన తీసుకునే దిక్కు లేక రైతులు పడుతున్న అవస్థలు అన్నీఇన్ని కావు. వర్షాలు ప్రభావం తీవ్రంగా ఉండడంతో పంటలు కోయవద్దంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ నేల కొరిగిన పంటను ఎలా కాపాడుకోవాలో అర్థం కాక రైతులు కూలీల సాయంతో వరి పంటను కట్టలుగా కట్టి నిలబెడుతున్నారు. ఇంత చేసిన ఇది చేతికి వస్తుందనే నమ్మకం రైతుల్లో సన్నగిల్లింది. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నచందంగా మారింది రైతుల పరిస్థితి. అయితే ఈ అకాల తుఫానుల కారణంగా దెబ్బతిన్న పంటలను అంచనా వేయడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించే తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వర్షాల వల్ల రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకూడదంటూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. కానీ ఇక్కడ పని చేస్తున్న స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను అంచనా వేళలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. వీరి నిర్లక్ష్యం వలన రైతులు మరింత నష్టపోతున్నారు. ఈ వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని వారు కోరుతున్నారు.







## పల్లా వెంకట్‌రెడ్డికి పలువురు సిపిఐ నాయకులు సన్మానం

**ప్రజాపక్షం/డిండి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికై తొలిసారి నల్లగొండ సిపిఐ జిల్లా సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా వెంకట్‌రెడ్డికి మంగళవారం మగ్దూమ్ భవన్‌లో సిపిఐ డిండి మండల నేతలు తూం బుచ్చిరెడ్డి, ఎండి. మైనోద్దిన్, శ్రీరామదాసు కనకాచారి, బొల్లె శైలేష్‌లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పల్లా వెంకట్‌రెడ్డి మొదటిసారిగా నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా మంగళవారం ఆయనను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. సయీద్, మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న తదితరులు సన్మానం చేశారు.

## రైతులకు అవగాహన కల్పించాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/అర్వపల్లి :** జిల్లాలో 48 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాసులపై రెండు రోజులపాటు టార్పలిన్ పట్టాలు కప్పే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే జాజిరెడ్డి గూడెం మండలం తిమ్మాపురం, ఎన్‌డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అర్వపల్లి, వెల్లుచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం జిల్లాలో ఉన్నందున రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పొలాలు కోయకుండా రైతులు సహకరించాలన్నారు. అలాగే ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యపు రాసులపై నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలు ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఎస్ఓ మోహన్‌బాబు, డిఎం రాము, తహశీల్దార్ శ్రీకాంత్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏఓ గణేష్, ఏఈఓ సత్యం, ఏపిఎం రాంబాబు, సెంటర్ ఇంచార్జి విజయ తదితరులు ఉన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

విధులకు హాజరు కాని వారిపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. అనధికారికంగా విధులకు హాజరు కాని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం ఆయన రామన్నపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి ఎంతమంది సిబ్బంది విధలకు హాజరయ్యారని పరశీలించి గైర్హాజరు అయిన ఆయుర్వేదిక్ డాక్టర్‌ను సస్పెండ్ చేస్తూ మిగతా వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో వార్డులను కలియ తిరిగి వార్డులను, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. వైద్యులందరు ప్రతిరోజు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఆయన మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు మంచిగా వైద్యం అందిస్తున్నారా లేదా, సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఆవరణలో వర్షం నీరు నిల్వ ఉండడంతో నీరు బయటకు వెళ్లేలా మార్గం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నునాయక్, తహసీల్దార్ లాల్ బహదూర్, వైద్యులు శ్రీనివాస్, వరుణ్‌రెడ్డి ఉన్నారు.



## సైకిల్ బహూకరణ

**ప్రజాపక్షం/ కోదాడ:** కోదాడ పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న పేద ఆనాధ విద్యార్థి వి.నాయన్ నిత్యం పాఠశాలకు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని లక్ష్మీపురం కాలనీ నుండి వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఎస్.కె ఖాజమియా గమనించి విద్యార్థికి మంగళవారం సైకిల్‌ను బహుకరించారు. ఉపాధ్యాయుడిని మండల విద్యాధికారి ఎం.డి సలీంషరీఫ్ తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## హరికిషన్ ప్రథమవర్ధంతి



**ప్రజాపక్షం/కోదాడ:** మునగాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు కా॥ చిల్లంచర్ల హరికిషన్ రావు ప్రథమ వర్ధంతిని హరి మిత్రమండలి అధ్వర్యంలో కోదాడ పట్టణంలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీఆభయంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమీటి చైర్మన్ జూకూరి అంజయ్య, ప్రదాన కార్యదర్శి కోట తిరపతయ్య, నిర్వహకులు దేవరశెట్టి హనుమంతరావు, బ్యాటరీ చారి, శేషు, మిత్రమండలి సభ్యులు గుడుగుంట్ల శంకర్, నంబూరి నాగేశ్వరావు, లక్ష్మి నారాయణ, రంగారావు, పుల్లయ్య, శివకోటి వెంకటేశ్వరావు, మల్లికకార్జున రావు, శ్రీదేవి, భక్తులు పాల్గొన్నారు.

## ఈవ్‌టీజింగ్‌కు పాల్పడొద్దు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థినిలపై, యువతులపై ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ కరుణాకర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు ఆయన అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో యువతులపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా షీటీమ్స్ సమాచారం అందించాలని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ తబిత, షరీఫ్, రవీందర్, ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పేదల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా యూసుఫ్‌గూడ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్‌చార్జిగా ఉన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణి చేసి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పేదల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఓటర్లకు వివరించారు. సన్న బియ్యం పంపిణి, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అందించి పేదలను ఆదుకుంటుందన్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడొద్దు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో యువతలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యస్ఐ జె.జగన్ మాట్లాడుతూ గంజాయితో ఒక్కసారి అలవాటు పడితే కుటుంబం, సమాజం భవిష్యత్తు అంతా నాశనం చేస్తుందని హెచ్చరించారు. సాంస్కృతి సారధి కళాకారులు పాటల ద్వారా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాకారులు రంగయ్య, పాశం రాము, లింగస్వామి, సంధ్యలు పాల్గొన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల నుంచి యస్ఐ జె.జగన్ సైకిల్ ర్యాలీ నిర్వహించి కార్యక్రమంలో మాట్లాడుతూ పోలీస్ శాంతి భద్రతల విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది అని అన్నారు. పోలీస్ అమరులకు నివాళులు అర్పించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలను కలిసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినతి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ మమతకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కొంతమంది వైద్యులు సిబ్బంది సమయానికి హాజరు కావడం లేదని, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆధార్ నమోదు చేసుకొనుటకు, తప్పుగా నమోదైన పేర్లను మార్చుకొనుటకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మందుగుల బాలకృష్ణ, అక్బర్ అలీ, వలిగొండ మధు, సుదర్శన్, ఉప్పల నాగరాజు, కొండ నవీన్, అంతటి స్వామి, బద్దుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాది మామిడి ప్రమీలకు గౌరవ డాక్టరేట్..

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మామిడి ప్రమీల న్యాయవాది వృతి తో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆమె సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి అన్నారు. న్యాయ స్థానంలో న్యాయవాదిగా పనిచేస్తున్న మామి డి ప్రమీలకు వెల్ ఎడ్యుకేషన్ అండ్ పిస్ కౌన్సిల్ సంస్థ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసిన సందర్భంగా మంగళవారం నల్లగొండలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రమీల చేస్తున్న ప్రజా సేవలను గుర్తించి డాక్టరేట్ రావడం అనేది శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం నాగిరెడ్డి, న్యాయవాదులు ఎం.రామచంద్రరావు, పి.శ్యాంసుందర్, ఎం.ఆదిరెడ్డి, ఎన్ సంధ్యారాణి, ఎన్ భీమార్జున్ రెడ్డి, రాములు, ఏ శంకరయ్య, నాంపల్లి భాగ్య, నసీజ్ ఫాతిమా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## పోలీసుల త్యాగం చిరస్మరణీయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగం చిరస్మరణీయమని భావితరాలు వారి సేవలను గుర్తించుకోవాలని వారి స్ఫూర్తిని కొనసాగించాలని పోచంపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై కె భాస్కర్ రెడ్డి అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఎస్సై ఆధ్వర్యంలో మంగళవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ శాంతిభద్రతలో పోలీస్ ల కీలక పాత్రలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ పోలీస్ కానిస్టేబుల్స్ పాఠశాల విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.



## విజిలెన్సు పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/యాదాద్రి :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవములో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించడం జరుగుతుందని, పాఠశాలలో చదివే విద్యార్థులకు విజిలెన్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరించి జిల్లా అధికారులచేత విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. (Toll Free No.14432)ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి ఏసిపి సైదులు, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 'కిట్స్' విద్యార్థులకు బంగారు పతకాలు



**ప్రజాపక్షం / కోదాడ:** కోదాడ పట్టణ అనంతగిరి రోడ్డులోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు కరాటేలో బంగారు పతకాలు సాధించారు. ఆంధ్ర రాష్ట్రం గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలో నిర్వహించిన 16వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషన్ ఛాంపిన్‌షిప్ పోటీలలో కిట్స్ కళాశాల విద్యార్థినిలు వివిధ కేటగిరిలో ఉత్తమ ప్రదర్శనతో బంగారు పతకాలు సాధించారు. బిటెక్ మూడవ సంవత్సం విద్యార్థిని హర్షిత,మొదటి సంవత్సరం విద్యార్థిని అంజలి బంగారు పతకాలు, బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రవిళి, విజయ,శిరీషలు వెండి పతకాలు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ నాగార్జునరావు మంగళవారం తెలిపారు. విజేతలను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినందించారు. వీరితో పాటు ప్రిన్సిపాల్ డా॥ పి.గాంధీ, రమేష్, కోచ్ మాధవిలత, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రానికి చెందిన ఈద అంజయ్య పది రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందాడు. వృత్తి రీత్యా ప్రవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బోధన చేస్తూ జీవనం కొన సాగించేవాడు. ఇతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో తన వైద్యానికి ఉన్న డబ్బు అంత ఖర్చు చేసి నిస్సహాయ స్థితిలో అతని కుటుంబము శోక సంద్రంలో మునిగిపోయింది. అంజయ్య తోపాటు పదవ తరగతి చదువుకున్న 1998/99 ,బ్యాచ్ పూర్వ విద్యార్థులు 50వేల రూపాయల సహాయాన్ని అతని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుణగంటి యాదయ్య గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, పిట్టల ప్రభాకర్, ఈద కృష్ణ, కొడిచర్ల రవి, సాయి కుమార్,ఇష్యు నాయక్,నీల మహేష్,వెంకటయ్య,జగన్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.





## క్షేత్రపాలకుడికి పంచామృతాభిషేకాలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్** : మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీఆది వరాహ లక్ష్మి నృసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రంలో వేంచేసిన క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేధనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహరణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, పి శ్రీనివాసాచార్యులు, యరగాని గురవయ్య, సురభి సైదులు, గుర్రం వెంకన్న, గుడెపూ బ్రహ్మం, పెనుబల్లి వెంకన్న, వీరబాబు, సైదులు, భక్తులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రేస్ డ్రామాలు

**ప్రజాపక్షం/మోటకొండూరు** : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రేస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని బిజేపి రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి అన్నారు. ఆయన మోటకొండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోటకొండూర్ మండలం ప్రజా పోరాటాల (ఉద్యమాల)ఫలితంగా వచ్చిందని, కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయం భూమి పూజ కార్యక్రమం డ్రామను తలిపించే విధంగా ఉందని, భూమి పూజ కోసం ఏర్పాటుచేసిన మీటింగ్ కాంగ్రేస్ పార్టీ మీటింగ్ లా ఉందని, భూమి పూజ చేసినప్పుడు శిలాఫలకలు ఏర్పాటు చేయాకపోవడంతో అనుమానములకు తావిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ తండ కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, ఆలేటి నాగరాజు, మల్గ అశోక్, బాల్ద నర్సింహులు, శనిగారం ప్రదిప్, రేగు మల్లేష్, గాజుల బంగారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ, సమాన హక్కులు కల్పించాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** దేశ వ్యాప్తంగా పలు రంగాల్లో ఉన్న మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు, రక్షణ కల్పించాలని భవన నిర్మాణ కార్మిక మహిళా రాష్ట్ర కన్వీనర్ కోట సంధ్యారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో సీఐటీయూ 4వ జిల్లా మహాసభల కరపత్రాలను హమాలీ,భవన నిర్మాణ కార్మిక మహిళలతో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని అన్నారు. సీఐటీయూ 4వ జిల్లా మహాసభకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పద్మ, ఆండాలు, సైదమ్మ, అలివేలు, నాగమ్మ, రమణమ్మ, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కె కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రైవేట్ ఆసుపత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన సూర్యాపేట నియోజక వర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వారికి రూ.18 లక్షల విలువ గల 35 సిఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఎంతోమంది అభాగ్యులు సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆసుపత్రులలో అప్పులు చేసి, ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సిఎం ఆర్ఎఫ్ కొండంత అండగా ఉందని ఆయన అన్నారు.




సూర్యాపేట నియోజక వర్గంలో 200లకు పైగా ఎల్ఓసిలను సహాయ నిధులు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతు భాస్కర్, అంజద్అలీ, ఎలిమినేటి అభినయ్, కోతి గోపాల్‌రెడ్డి, చింతమల్ల రమేష్, తూముల సురేష్, ధరావత్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడొద్దు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** విద్యార్థులు సిగిరెట్లు, గుట్కా, పాన్ మసాలా, తంబాకు వంటి వాటి చెడు వ్యసనాల బారిన పడకూడదని హెచ్ఈవో జి.గోపాల్ అన్నారు. మంగళవారం స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. పొగాకు వాడకం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, శ్వాస సంబంధిత వ్యాధులు, గుండె సంబంధిత వ్యాదులు వస్తాయన్నారు. యువత చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్, గాయిటర్, ముద్ధి మాద్యం వస్తుందని అన్నారు. అందరు అయోడైజ్డ్ సాల్ట్, సూర్యోదయం సమయంలో ఎండను ఆస్వాదించాలని అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జగదీష్, ప్రధానోపాద్యాయులు, ఏఎన్ఎంలు మంజుల, సాదియాలు ఉన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని కేజీబివి, మోడల్ స్కూల్ పాఠశాలలోని హాస్టళ్లు, బిసి బాలుర హాస్టల్, మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని ఎస్సీ బాలుర హాస్టళ్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సిక్ రూంలలో ఉన్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతలను తప్పనిసరిగా పాటించాలని, ఆహారం తీసుకునేటప్పుడు చేతులను శుభ్రంగా కడుకోని ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మోనూ ప్రకారం హాస్టళ్లలలో భోజనం అందిస్తున్నారా అని హాస్టళ్ వార్డెన్‌లను అడిగి తెలుకొని విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు మత్తు పదార్థాలు,



డ్రగ్స్, గంజాయి, మద్యపానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని వాడితే కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు రాజేశ్వరి, యమున, నవనీత, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వెంకటేశం, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బిసిల కు 42 శాతం రిజర్వేషన్ లు సాధించటం కొరకు నవంబర్ 18న బంద్ నిర్వహించడం జరుగుతుందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, జాతీయఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి అన్నారు. మంగళవారం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాక్ కమిటీ ఈ రెండు మూడు రోజుల్లో అన్ని బీసీ,కుల సంఘాలతో మాట్లాడి జిల్లా చైర్మన్ ను ఎన్నుకున్న తర్వాత రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలనే డిమాండ్‌తో అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకొనిపోయి ప్రధాన మంత్రిని కలవాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న బీసీ జనాభా గురించి చెప్పి 42 రిజర్వేషన్ సాధించేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి అనంతయ్య, తిరందాసు సంతోష్ కుమార్,గుండు వెంకటేశ్వర్లు,సింగం లక్ష్మీనారాయణ,పుట్టా వెంకన్న గౌడ్,బక్కతట్ల వెంకన్న యాదవ్,కట్ట హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





## అంతరించిపోతున్న కళలను ఆదరించండి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రపంచ కళాకారుల దినోత్సవం పురస్కరించుకోని మంగళవారం మండల కేంద్రంలో ఉన్న బుర్ర కథ కళాకారుల కల్లెం సాయిలు పార్వతమ్మను సామాజిక కార్యకర్త నోముల యాదగిరి సత్కరించి మాట్లాడారు. నేటి సమాజంలో నాటి కలలపై ఆధారపడి గ్రామాల్లో సార్ధకాన్ల రూపంలో తాంబూర దీన్నిసా అంజలి వంటి వాయిద్యాలతో గత 50 సంవత్సాల నుంచి అనేక రకాల కళలతో ప్రజలను ఆకట్టుకునే కథలతో కూటగడుపుకున్న సంఘటనలు కోకొల్లలని అన్నారు. వృత్తి కళలతో ఆధారపడిన కుటుంబాన్ని సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్టీఐ జిల్లా మహిళా కన్వీనర్ కల్లెం ధర్మనీల, ధర్మానందన్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, కన్నెబోయిన నరసింహా, సుర్వి శివ, నోముల తిలక్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1,2 ఆధ్వర్యంలో సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల్లో రెండవ రోజు మంగళవారం వెల్లంకి గ్రామ పంచాయతీ ఆవరణలో, అంగన్‌వాడి స్కూల్ ఆవరణలో, సిరిపురం యుపీఎస్ ఆవరణలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. వెల్లంకి గ్రామ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో బాగంగా పోలీస్ సిబ్బంది సహకారంతో డ్రగ్స్, గంజాయి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని, వ్యాసరచన పోటీలను నిర్వమించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.అనిత, టి.శ్రీనివాసులు, కళాశాల సిబ్బంది ఆంజనేయులు, నరేష్, రవి, నవీన్, పోలీస్ సిబ్బంది నరసింహా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిది



**ప్రజాపక్షం/బీబీనగర్** : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను మరువలేమని బీబీనగర్ ఎస్‌హెచ్ఓ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం పురస్కరించుకొని బీబీనగర్ మండల కేంద్రం పోచంపల్లి చౌరస్తాలో వివిధ రాజకీయ నాయకులు, యువజన సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగం చిరస్మరణీయమని వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని వారి స్ఫూర్తిని కొనసాగించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బద్దం వాసు దేవ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, ఉప్పలాంచి శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ చెకప్

**ప్రజాపక్షం/మర్రిగూడ:** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మర్రిగూడ వైద్యాధికారి డాక్టర్ శాలిని సిబ్బందితో రెవిన్యూ కార్యాలయ సిబ్బందికి మెడికల్ చెకప్ చేసి అవసరం అయినవారికి మెడిసిన్ ఇవ్వడం జరిగిందని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తెలిపారు.





## సిఎం రేవంత్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** నవంబర్ 7న జరిగే తన ఏకైక కుమారుడు కుంభం శ్రీరామ్ రెడ్డి వివాహానికి కుటుం బ సమేతంగా హాజరుకావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వారి వెంట యువ పారిశ్రామికవేత్త కీర్తి రెడ్డి ఉన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు పరామర్శ



**ప్రజాపక్షం/దేవరకొండ;** మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఎ, బిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన నేత తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయాన్నే స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఎ రమావత్ రవీంద్రకుమార్ హైదరాబాద్‌లోని వారి స్వగృహానికి వెళ్ళిసత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తెలంగాణా స్వరాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్యేయం అని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలంలోని ముల్కలపల్లి, పెద్దతండా గ్రామాల్లో పిఏసీఎస్, తుర్కపల్లి, వెంకటాపూర్, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, గంధమల్ల, వాసాలమర్రి, పల్లెపహాడ్, చిన్న లక్ష్మాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాలను ఆమె ప్రారరంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దేశ్య నాయక్, ఏఎంసి డైరెక్టర్ పట్టు నాయక్, మాజీ ఎంపీటీసీలు మోహన్ బాబు, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, వనజ హన్మంత రెడ్డి, నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, మల్లేష్, ధూప్ సింగ్ పాల్గొన్నారు.



## నవంబర్1న లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి జరిగితే ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1 న ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ పిలుపునిచ్చారు.జిల్లా కేందర్రంలో ప్రభుత్వ కెపిఎం జూనియర్ కళాశాల,వృత్తి విద్య కళాశాలలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో సోమశేఖర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుం



దని అన్నారు.గవాయిపై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లె పాక వెంకన్న మాదిగ,లెక్చరర్స్ ఫోరంజిల్లా అధ్యక్షులు జిల్లా నరసింహ,విద్యార్థులు సాయి కిరణ్,గోపీచంద్,నరేష్,మురళి స్వామి అన్నపూర్ణ శైలజ వాణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో ట్రాఫిక్ పోలీస్‌ల ర్యాలీ..





**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చకొండ పోలీస్ కమిషినర్ సుధీర్ బాబు ఐపిఎస్ సూచనల మేరకు ఏసిపి ట్రాఫిక్ భువనగిరి ప్రభాకర్ రెడ్డి ఆద్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆటో యూనియన్ డ్రైవర్‌లతో కలిసి భువనగిరి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మధుసూదన్, ఎస్సై లక్ష్మణ్, ఆర్ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర ట్రాఫిక్ సిబ్బంది, ఆటో యూనియన్ డ్రైవరు అసోసియేషన్ లీడర్స్ ఇమ్రాన్, ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై తక్యుద్దీన్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మండల ప్రాంతంలో రాంపూర్ మోడల్ స్కూల్లో ఆదర్శవంతమైన వ్యాస రచన పోటీలు, సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిరం, సిబ్బంది భాగస్వామ్య కార్యకలాపాలు, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తక్యుద్దీన్ విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అధికారులకు గౌరవపూర్వక నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఏఎస్సై లతీఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో పోలీస్ స్మారక దినోత్సవం పురస్కరించుకొని వలిగొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలతో కలిసి 2కే రన్లో పాల్గొన్నారు. ఈ రన్ వలిగొండ నుండి లోతుకుంట వరకు నిర్వహించబడింది. వలిగొండ ఎస్ఐ యుగంధర్ గౌడ్ మా ట్లాడుతూ పోలీస్ సిబ్బంది సేవా భావం, త్యాగాలను స్మరించుకోవడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



## ప్రవేశ ద్వారం వద్ద వాహనాల పార్కింగ్

### అంబులెన్స్‌కు ఆటంకం.. ఇబ్బంది పడుతున్న రోగులు..

**ప్రజాపక్షం/నందికొండ:** ఆసుపత్రి అత్యవసర మార్గాలను అడ్డుకోకుండా, అత్యవసర రోగులు సులభంగా ఆసుపత్రిలోపలికి ప్రవేశించడానికి అంబులెన్స్‌లు సులభంగా రాకపోకలు సాగించడానికి ప్రధాన ప్రవేశ ద్వారా అనేది ఒకటి ఉంటుంది. ఆ ప్రవేశ ద్వారానికి అడ్డంగా వాహనాలను నిలిపితే అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్ లో వచ్చే రోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకుంటేనే ఇబ్బందికరంగా ఉంటుంది. ఇలాంటి ఘటనే నిత్యం నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రిలో చోటు చేసుకుంటుంది . ఇది వంద పడకల ఆసుపత్రి కావడంతో నిత్యం అత్యవసర రోగులతో రద్దీగా ఉంటుంది ఈ ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారాం వద్ద మంగళవారం తేలికపాటి వాహనాలు ద్విచక్ర వాహనాలు అడ్డుగా నిలిపి ఉంచటం కనిపించింది ఈ ఆసుపత్రికి ఇదే ప్రధాన ప్రవేశ మార్గం ఇది తప్పితే వేరే మార్గం లేదు. వాహనాల పార్కింగ్ కు ఇక్కడ అవకాశం లేదని చెప్పాల్సిన ఆసుపత్రి సిబ్బందే వారి వాహనాలను ప్రవేశ ద్వారానికి అడ్డంగా పార్కింగ్ చేయటం రోగులకు సందర్శకులకు అంబులెన్స్ లకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుంది.ముఖ్యంగా ఇది అంబులెన్స్‌ల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. అంబులెన్స్ లో ఉన్న అత్యవసర రోగులను కిందకి దించి స్ట్రెచర్ మీద లోపలికి తీసుకువెళ్లాలంటే వాహనాలు అడ్డుగా ఉండటం వలన తీవ్ర జాప్యం జరిగి సకాలంలో రోగికి చికిత్స అందించాల్సిన సమయం వృధా కావటంతో పాటు రోగి ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది . ఇంత పెద్ద ఆశపత్రిలో పార్కింగ్ స్థలం ఉన్నా కూడా ఆసుపత్రి సిబ్బంది వాహనాలను ఇలా ప్రవేశద్వారానికి అడ్డంగా నిలపడం ఎంతవరకు సమంజసమని ఆసుపత్రికి వచ్చిన రోగులు ప్రశ్నిస్తున్నారు.





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపిని సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. రోగులకు అందించే సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించారు. వర్షాల వల్ల వచ్చే రోగాలు ,వాటి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలని వైద్యులకు తెలిపారు.

### విద్యార్థి సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

వలిగొండ మండలం లోతుకుంట గ్రామపంచాయతీ పరిధిలో కేజీబీవీ హాస్టల్ కస్తూరిబా స్కూలోనీ అదనపు కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి వసతులను తరగతి గదిలో శుభ్రతను నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్య ఏవైనా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మిషన్ భగీరథ డిఈ తో మాట్లాడుతూ ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 29న హలో విద్యార్థి ఛలో కలెక్టరేట్ ముట్టడి

**ప్రజాపక్షం/దేవరకొండ;** బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఈనెల 29న జరిగే హలో విద్యార్థి ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 8150కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్సమెంట్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకవైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ మరో వైపు ఎస్సీ, ఎస్టి, బిసి పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇయ్యక దాదాపు 23 నెలలు డిగ్రి పూర్తి అయిన విద్యార్థులు పై చదువులకు పోవడానికి సర్టిఫికేట్లు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసే వరకు బిఆర్ఎస్వి తరుపున పోరాటం ఆగదని ఆయన అన్నారు.

## నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

**ప్రజాపక్షం/డిండి;** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతినాయక్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రేవంత్‌రెడ్డి సారథ్యంలో గడపగడపకు అందుతున్నాయని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మరోసారి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆమె జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పల్లెబాట

**ప్రజాపక్షం/బీబీనగర్ :** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు పల్లెబాట కార్యక్రమం చేపట్టినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఆర్ సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రంగాపురం గ్రామంలో పల్లెబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సుధీర్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడిన ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ ఏడి మచ్చేందర్, ఏఈ మనోహర్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు పడిగం యాదగిరి, లైన్మెన్లు భానూరి నరసింహ, శ్రీనివాస్, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సుపరిపాలన అందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరియైన రీతిలో ప్రజలకు చేరే విధంగా అధికారులు పారదర్శకతతో, బాధ్యతగా విధులు నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని కలెక్టర్ సూచించారు.విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిలో అధికారులు విధి నిర్వహణలో ఏమైనా తప్పు చేసిన, లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు జరిగిన లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టో ల్ ఫ్రీ నెంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్పై రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్. అడిషనల్ ఎస్పిమౌనిక,బి. ప్రతాప్ కుమార్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి విజిలెన్సు డిపార్ట్మెంట్ ఇతర అధికారులు కె. ఇందిర, యస్కె గౌస్, యస్. నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

**ప్రజాపక్షం/అర్వపల్లి :** జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించిన సంఘటన మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 4, 5 తరగతి గదుల్లోకి వెళ్ళి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో ఇంగ్లీషు చదివించి తెలుగులో అర్థాలను అడిగి తెలుసుకున్నారు. గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలను బోర్డుపై లెక్కలు చేయించి వారితోనే సమాధానాలు రాబట్టారు. ఒక ఉపాధాయుడిలాగా ప్రతి విద్యార్థి నోట్బుక్స్ తీసుకొని పరిశీలించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు సరైన సమాధానాలు చెప్పడం, చక్కగా రాయడం, మంచి ప్రతిభను చూపించటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి, ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల చదువులోనే కనిపిస్తుందన్నారు. ఎప్పటికి ఇలానే బోధించండి మంచి పేరు తెచ్చుకోండని ఉపాధ్యాయులు ధర్మయ్య, నీరజ, సుధారాణి,




వెంకన్నలను అభినందించారు. అభివృద్ధికి చదువే కారణమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి కింది తరగతి నుండే చదవడం, రాయడం రావాలని, అలాగే గణితం, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత తరగతుల్లో ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారని అంటారు. జిల్లా కలెక్టర్ వెంట డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, తహశీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మట్టికి రెక్కలొచ్చాయి... మట్టి మాఫియా జేబులు నిండుతున్నాయి!

కోరలు చాచిన మట్టి మాఫియా...

అనుమతుల పేరుతో 24 గంటలు మట్టి తరలింపు...

హాలియాలో గుట్టలుగా మట్టి నిల్వలు...

చోద్యం చూస్తున్న అధికారులు...




**ప్రజా పక్షం/హాలియా:** మట్టికి రెక్కలొచ్చాయి.... అనుమతులు ఒక దగ్గర మట్టి తరలింపు మరో దగ్గర... ఇదేమని అడిగితే ఇదిగో మాకు మైనింగ్ అధికారుల అనుమతి ఉందంటూ మట్టి మాఫియా చేస్తున్న ఆగడాలు అన్ని ఇన్ని కావు. ఇది నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మట్టి మాఫియా సాగిస్తున్న అక్రమాల లెక్క. అనుమతుల పేరుతో విచ్చలవిడిగా మట్టి విక్రయాలు చేపడుతున్న కొందరు వ్యక్తులు ఒక మూఠగా ఏర్పడి తమకున్న వివిధ రకాల పలుకుబడులను వినియోగించుకొని మట్టిని అక్రమంగా అమ్ముకుంటున్నారు. అనుమతి ఒక దగ్గరికి ఇస్తే మట్టి తరలింపు మరో దగ్గరికి చేస్తున్నారు. ఇలా వారికి నచ్చినట్లుగా అనుమతులు మార్చుకుంటూ ఈ మట్టి దందాను మూడు లారీలను ఆరు లారీలుగా మారుస్తూ అందిన కాడికి దండుకుంటు డబ్బులతో జేబులు నింపుకుంటున్నారు. ఈ మట్టి ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు అని అడిగిన వారికి ఇదిగో తమకు మైనింగ్ అధికారుల నుంచి మట్టి తరలించుకునేందుకు అనుమతి ఉందంటూ ఒక రిసిప్టును 10 సార్లు చూపించి వారికి నచ్చినట్లుగా మట్టిని



అమ్మేసుకుంటున్నారు.. గతంలో ఒక లారీ మట్టి 1800 నుంచి 2వేల వరకు విక్రయించేవారు. ప్రస్తుతం ఒక లారీ మట్టి ధర రూ.6వేల నుంచి అవసరాన్ని బట్టి రూ.8వేలకు అమ్ముతున్నారు. ఇదేమని అడిగే దిక్కు లేక ఈ మాఫియా తామ నిర్ణయించిన ధరలు ఇస్తేనే మట్టి తోలుతామని కరాకండిగా చెప్తున్నారు. ఈ మట్టి మాఫియా నలుగురు సభ్యులు కలిసి ఒక టీంగా ఉంటుంది. వీరు మాత్రమే మట్టిని విక్రయిస్తుంటారు. అవసరమున్న వినియోగదారుడు ఎక్కడికి వెళ్లినా ఈ నలుగురిని మాత్రమే సంప్రదించాల్సి ఉంది. వీరు నిర్ణయించిన ధర చెల్లిస్తేనే వారికి మట్టి అందుతుంది. ఇది ప్రస్తుతం హాలియా, నిడమనూరు, త్రిపురారం మండలాలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ మట్టి వ్యాపారం. ఏ మండలమైన లారీలు, జెసిబి లు, ట్రాక్టర్లు ఈ నలుగురివే ఉంటాయి. అనుమతుల పేరుతో అడ్డగోలుగా మట్టి తరలిస్తూ అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ వీరు మట్టితోలకంలో ఆరితేరారు. అయితే మట్టి అనుమతి పొందిన వ్యక్తులు ఎక్కడికైతే ఆ మట్టిని నేరుగా అనుమతి పొందిన ప్రాంతాల నుంచి మట్టి తరలించే ప్రాంతానికి మాత్రమే తరలింపు ఉంటుంది. కానీ ఈ మాఫియా అనుమతి పొందిన మట్టిని ఆ భూమి నుండి తీసి మరో ప్రాంతంలో డంపింగ్ చేస్తుంటారు. ఆర్డర్లు వచ్చిన తర్వాత అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు ఈ మట్టిని తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇదే విషయమై హాలియా తాసిల్దార్ రఘు వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ తాము కేవలం భూమికి పట్టా పట్టా ఉందా లేదా అని మాత్రమే క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఒక సర్టిఫికెట్ ని సంబంధిత మైనింగ్ అధికారులకు పంపిస్తామని తెలిపారు. కానీ అక్రమంగా మట్టిని నిలువ చేసి ఇతర ప్రాంతాలకు తరలించడం పెద్ద నేరమని తమ దృష్టికి ఇప్పటిదాకా రాలేదన్నారు. ఇకపై అలాంటి పనులు జరిగితే తాము ఈ అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని చెప్పారు.





# శిథిలావస్థలో కోదాడ తహసీల్దార్ కార్యలయం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మండల తహసీల్దార్ కార్యలయ పైకప్పు పెచ్చులు ఊడి, పిల్లర్ల ఇనుప చూవ్వలు బయటపడి ఎప్పుడు ఎవరిమీద పెచ్చులు పడిపోతాయని ఉద్యోగులు, పలు పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చువారు భయం, భయంగా గడుపుతున్నారు. గతంలో అద్దె భవనాలలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న తహసీల్దార్ కార్యలయానికి దాతలు స్థలం ఇచ్చేందుకు ముందుకు రావడంతో నూతన కార్యలయ నిర్మాణానికి 2004 శంకుస్థాపన చేసుకుని 2006 నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభించబడి 20 సంవత్సరాలు కావస్తుంది. కార్యలయానికి నిత్యం మండలంలోని గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు పలు రకాల పనుల నిమిత్తం కార్యలయానికి రాకపోకలు సాగిస్తుంటారు. కాని కార్యలయ పైకప్పు పెచ్చులూడి పడిపోతు, పిల్లార్ల చువ్వలు బయటపడి ప్రమాదకరంగా మారింది. పనుల కోసం వచ్చిన అనేక మందిపై పెచ్చులు పడి గాయాలైన సంఘటనలు చోటు చేసుకోవడంతో భయం, భయంగా కార్యాలయానికి వస్తు పనులు పూర్తి చేసుకుంటున్నారు. సమస్యను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ త్వరలోనే మరమత్తులకు నిధులు మంజూరు చేస్తామని, ఎస్టిమిషన్ వేసి నివేదికను పంపించాలని సూచించారు. స్థానిక రెవెన్యూ అధికారులు మరమత్తులకు సంబంధించి నివేదికను జిల్లా అందించిన్నట్లు తహసీల్దార్ తెలిపారు.

# ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపై చర్యలు తీసుకోండి!

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** అధికార దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ భాస్కర్ను కలిసి ఫిర్యాదు చేశారు. బీర్ల ఐలయ్య పై వస్తున్న అక్రమ ఆస్తుల ఆరోపణలు దృష్టి మళ్ళేందుకే పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గత సోమవారం హరీష్ రావులపై ఫిర్యాదు చేసినట్టు ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన సైదాపురం, మాసాయిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 726లో సుమారు 15 ఎకరాల భూమిని రైతులను మోసం చేసి స్పెక్ట్రా వెంచర్కు విక్రయించాలని అన్నారు. సదరు వెంచర్ను డెవలప్మెంట్ చేసి ప్లాట్లు విక్రయిస్తామని కస్టమర్లను మోసం చేసి ప్లాట్లు విక్రయించి వారిని మోసం చేశాడన్నారు. వెంచర్లో ఎలాంటి డెవలప్మెంట్ చేయకుండా ఉండటంతో కస్టమర్లకు ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పేరు పాయింట్ సత్యనారాయణ, కొన్యాల నరసింహారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**- డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క**



**ప్రజాపక్షం/మధిర :** విద్యారంగంలో దేశానికే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సిఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించారని, వారి అంచనాలకు అనుగుణంగా ఆర్థికశాఖలో ప్రణాళికలు చేసుకుని ముందుకుపోతామని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అనంతరం మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉన్నతస్థాయి అధికార బృందం అంతా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్ష నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత యువత పోటీ పరీక్షల కోసం హైద్రాబాద్‌కు వెళ్లి ప్రత్యేకంగా రూములు తీసుకుని భారీగా వెచ్చించి కోచింగులు తీసుకునే అవసరం లేకుండా నియోజకవర్గ కేంద్రాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు కావాల్సిన పూర్తి మెటీరియల్‌తో పాటు డిజిటల్ లైబ్రరీ ఈ నాలెడ్స్ సెంటర్లలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలో గేమ్ చేంజర్‌గా నిలిచే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. మంజూరైన అన్ని పాఠశాలల్లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని పిల్లలు పౌష్టికాహారంతో ఇబ్బంది పడవద్దని ఉద్దేశంతో సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు అకాడమిక్ ఇయర్ నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఆలోచనలో ఉన్నామని, ఆ మేరకు ఆర్థికశాఖ ప్రణాళికలు రుపొందిస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలకు అవసరమైన అన్ని వసతులు కల్పించి ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సిఎస్‌ఆర్ నిధులు ద్వారా స్థానికంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిపైన సోలార్ పవర్ ఉత్పత్తి కోసం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారానా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నికోలస్, ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఆదిత్య భాస్కర్, ఇడబ్ల్యుస్ ఎండి గణపతిరెడ్డి, ఎన్పీడిసిఎల్ సిఎండి వరణ్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని ఉపాధిని మెరుగుపరుచుకోవాలి


**- మోటార్ మెకానిక్ యూనియన్ సమావేశంలో పాషా**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మోటారు రంగ మెకానికులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని ఉపాధిని మెరుగు పరుచుకోవాలని ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం జరిగిన ఏఐటియూసి అనుబంధ మోటార్ మెకానిక్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మెకానిక్ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో మెకానిక్ రంగానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, పనిముట్లు కొనుగోలు చేసుకునేందుకు వంద శాతం సబ్సిడితో రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మెకానిక్ లంతా సమిష్టిగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని సూచించారు. డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అనంతరం ఏఐటియూసి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, యూనియన్ నాయకులు ఎండి గౌస్, ఎస్‌కె అక్బర్, అన్వర్, కృష్ణ,, శ్రీనివాసరెడ్డి, రాజ్, తాజ్, రాము పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్..ఇన్ టైంలో సేఫ్..!

**-స్ట్రోక్స్‌కు నివారణే ప్రధానం**
**-నేడు వరల్డ్ స్ట్రోక్ డే**



**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** కాలు చేయి చచ్చుపడితే పక్షవాతం అని పిలిచే సమస్య వస్తే కేవలం మంచానికి పరిమితమైపోవడమే అనే భావన ఒకప్పుడు ఉండేది. ఇప్పటికీ కొందరిలో ఉంది.న కానీ సమయానికి సరైన చికిత్స అందితే స్ట్రోక్ అని పిలిచే ఈ సమస్య నుంచి బాగుపడటం సాధ్యమే అని చెబుతున్నారు డాక్టర్లు. ఈ నెల(అక్టోబరు) 29న వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కోసం...మెదడును రక్షించుకోవడంలో టైమ్ చాలా కీలకం. స్ట్రోక్ వచ్చాక వైద్యం అందడంలో జరిగే ప్రతి నిమిషం జాప్యానికి కోటీ ఇరవై లక్షల న్యూరాన్లు నశించిపోతుంటాయి. అందుకే టైమ్ ఈజ్ బ్రెయిన్ అంటారు. అందుకే స్ట్రోక్ గురించి మరింత తెలుసుకోవడం అవసరం.

**-స్ట్రోక్‌లో రకాలు**

**ఇస్కిమిక్ స్ట్రోక్:** రక్తనాళాల్లో రక్తగడ్డకట్టడం వల్ల మెదడులో ఒక భాగానికి రక్తం అందక ఆ భాగం దెబ్బతినడాన్ని ఇస్కిమిక్ స్ట్రోక్ అంటారు.హేమరేజిక్ స్ట్రోక్: మెదడు లోపలి రక్తనాళాలు చిట్లడంతో మెదడులో రక్తస్రావం కావడం వల్ల వచ్చే స్ట్రోక్‌ను హేమరేజిక్ స్ట్రోక్ అంటారు.

**-ట్రాన్సియెంట్ ఇస్కిమిక్ అటాక్(టిఐఏ)...**

పక్షవాతం లక్షణాలు కనిపించాక అవి ఒకటి నుంచి రెండు గంటల లోపు తగ్గిపోయి బాధితుడు కోలుకుంటే దాన్ని ట్రాన్సియెంట్ ఇస్కిమిక్ అటాక్ అని పిలుస్తారు. అంటే పెద్ద భూకంపానికి ముందు చిన్న చిన్న ప్రకంపనల్లా ఒక పెద్ద స్ట్రోక్ రావడానికి ముందు సూచనలు ఇలాంటివి వస్తుంటాయి. ఒక వేళ చిన్న చిన్న లక్షణాలు కనిపించాక 24 గంటలు తర్వాత కూడా బాధితుడు వాటి ప్రభావం నుంచి బయటపడకపోతే అప్పుడు దాన్ని పూర్తిస్ట్రోక్‌గా పరిగణిస్తారు.

**-ఎవాల్వింగ్ స్ట్రోక్...**

కాళ్లూ చేతులు చచ్చుబడుతూ పూర్తిస్థాయి స్ట్రోక్ క్రమంగా రావడాన్ని ఎవాల్వింగ్ స్ట్రోక్ అంటారు. ఈ టిఐఏ, ఇవాల్వింగ్ స్ట్రోక్‌లను ముందుగానే గుర్తించి తగిన చికిత్స చేయిస్తే పూర్తిస్థాయి స్ట్రోక్ రాకుండా నివారించవచ్చు. అందుకే పైన పేర్కొన్న ఏదైనా లక్షణం లేదా కొన్ని లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స చేయించుకొని భవిష్యత్తులో పక్షవాతం రాకుండా నివారించుకోవడం సాధ్యమే.

**-స్ట్రోక్‌కు కారణాలు**

నిజానికి బ్రెయిన్ స్ట్రోక్ అన్నది ఎవరికైనా రావచ్చుగానీ సాధారణంగా చాలామందిలో హైబీపీ, డయాబెటిస్, పొగతాడం, అతిగా మద్యం తాగే అలవాటు, సరైన వ్యాయామం లేకపోవడం, స్థూలకాయం, ఒత్తిడికి గురికావడం, రక్తంలో కొవ్వులు(కొలెస్ట్రాల్) ఎక్కువగా ఉండటం అనే అంశాలు స్ట్రోక్‌కు కారణమవుతాయి. అలాగే గుండె జబ్బులు, రక్తం గడ్డకట్టే స్వభావం ఎక్కువగా ఉండటమూ స్ట్రోక్‌కు కారణాలే.

**హార్ట్ స్ట్రోక్ మాదిరిగానే**
**బ్రెయిన్ స్ట్రోక్ కేసులకు వైద్యం అందించాలి**



హార్ట్ స్ట్రోక్ కేసులు మాదిరిగానే బ్రెయిన్ స్ట్రోక్ కేసులకు తక్షణమే వైద్యం అందించాలి. మొదటి నాలుగన్నర గంటల్లోపు హాస్పిటల్‌కు తీసుకువస్తే అది ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వాళ్లకు టిష్యూ ప్లాస్మినోజెన్ యాక్టివేటర్ అనే మందును రక్తనాళంలోకి ఇస్తారు. మొదటి ఆరు గంటలోపు హాస్పిటల్‌కు తీసుకువస్తే పెద్ద రక్తనాళాలలో అడ్డంకులు (క్లాట్స్) ఏర్పడి స్ట్రోక్ వచ్చిన వాళ్లలో స్టెంట్ ద్వారా క్లాట్స్‌ను తొలగించవచ్చు. ఇస్కిమిక్ స్ట్రోక్ వచ్చినవారు రక్తం పలుచబడటానికి వాడే మందులు జీవితాంతం వాడాల్సి ఉంటుంది. లేని పక్షంలో మళ్లీ స్ట్రోక్ రావచ్చు. హార్ట్ స్ట్రోక్ పేషంట్లను త్వరతగతిన ఎలా హాస్పటల్ తీసుకొని వస్తారో బ్రెయిన్ స్ట్రోక్ పేషంట్లను ఆసుపత్రికి చేర్చి వైద్యసేవలు అందించాలి.

**-డా. వెలుగు సందీప్ కుమార్ ఎండి డిఎం, న్యూరోఫిజిషియన్**
**సురభి హాస్పటల్, ఖమ్మం**

# ఆకస్మికంగా బస్తీ దవాఖాన తనిఖీ



**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** ఖమ్మం అర్బన్ పరిధిలోని టపాలగూడెం బస్తీ దవాఖాన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ బి కళావతిబాయి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖానలో షేషంట్ ఓపి రిజిష్టర్‌తో పాటు ఇమ్యూనైజేషన్ రిజిష్టర్లను పరిశీలించారు. దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని, సమయపాలన పాటించాలని, సిబ్బంది చురుగ్గా ఉండాలని, హాస్పటల్ వాతవరణాన్ని ఆహ్లాదంగా ఉంచాలని, పేషంట్ల సేవల కోసమే మనం విధులు నిర్వర్తిస్తున్నామని, విధుల్లో నిర్లక్ష్యం పనికిరాదని, రిపోర్ట్‌లను ఆన్లైన్, ఆఫ్లైన్‌లో ఆలస్యం చేయకుండా పంపించాలని, మందులను సరైన విధంగా భద్రపరచాలని తెలిపారు. అనంతరం మల్లెమడుగు ఆమ్‌సెంటర్ సందర్శించి మెడికల్ ఆఫీసర్‌కు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



**ప్రజాపక్షం/పాల్వంచ :** రెసిడెన్సియల్ పాఠశాలలో చదువుకొనే ఓ బాలిక తరగతి గది తలుపులు మూసివేసి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. స్థానిక నవభారత్‌లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల/కళాశాలలో ఓ విద్యార్థి తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం కలకలం సృష్టించింది. ఉదయం ప్రార్థన చేసే సమయంలో పదవ తరగతి చదువుకొనుచున్న ఓ విద్యార్థి అకస్మాత్తుగా తరగతి గదిలోళ్ళింది. తలుపులు మూసివేసి ఉరివేసుకోవటాన్ని గమనించిన ఉపాద్యాయులు వెంటనే గది తలుపులు బద్దలుకొట్టి విద్యార్థినిని కాపాడి హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయం నందు మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కనకయ్య దంపతులు పాల్గొని 50 కేజీల కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్లు యదలపల్లి అనసూర్య, దమ్మలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకలు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పులి సైదులు, దొడ్డ డేనియల్, మండల రాము, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి మరిన్ని పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల కేంద్రమైన ఏన్కూరులో రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరారు. ముమ్ముందు పొంగులేటి ప్రజలకు ఎన్నో సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరామ్ నాయక్, నాయకులు మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్య లాలునాయక్, భూక్య చందులాల్,పఠాన్ మజీద్ ఖాన్, మాలోత్ నరసింహారావు, భూక్య హరిలాల్, ఈఊరి సైదులు, స్వర్ణ ప్రహ్లాద రావు, నన్నేఖాన్, గిదిగిరి సత్యనారాయణ, మాదిని లెనిన్, నల్లమల శివకుమార్,వరశంకర్ ప్రసాద్, గాలిబ్ సాహెబ్, సురేష్, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు కేసులో ఆరుగురికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట కోర్టు జడ్జ్ భవాని దమ్మపేట పోలీస్ వారికి వాహన తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నందు దొరికిన వ్యక్తులలో ఆరుగురు వ్యక్తులకు మంగళవారం రెండు రోజులు జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా దమ్మపేట మండల ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొనబడతాయి అని తెలిపారు.

# మోంతా తుపానుతో నిలిచిన పనులు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి మోంతా తుపాను ఉరుములు, మెరుపులతో వర్షంతో ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన వరి కోతలు దాన్యం అమ్మకాలు నిలిచిపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనివలన కోతకు వచ్చిన వరి పొలాలు రైతులు ఆపేశారు. యంత్రాలు కూడా నిలుపుదల చేశారు. గత రెండు రోజుల నుంచి వ్యవసాయ పనులు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోసిన రైతులు ధాన్యమును కల్లాలు లోనే అమ్ముకుంటున్నారు. మండల పరిధిలోని లింగాల, చెన్నూరు, వాచ్య నాయక్ తండ , కల్లూరు జిడిపి పల్లి , చంద్రు పట్ల , రఘునాధగూడెం, ఎర్ర బోయినపల్లి తదితర గ్రామాలలో వ్యవసాయ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీనివలన అన్నిటికీ అంతటికీ ఇబ్బంది అని రైతులు పేర్కొంటున్నారు.